## నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ వరం


బాధితుడికి చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి మార్చి5,ప్రభాతవార్త :** నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ పథకం వరంగా మారిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.ఆదివారం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూరం గ్రామానికి చెందిన బూషమోని మోహన్‌కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 53వేల ఐదు వందల రూపాయల చెక్కును శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పి కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య, వార్డు సభ్యులు శ్రీను,జంగయ్య,గిర,మస్క వెంకటయ్య,మల్లేష్ యాదవ్,బంధులాల్,జంగయ్య,సత్యం గౌడ్,నిరంజన్, శ్రీను,రవి,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**తలకొండపల్లి మార్చి5,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్రాయిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల సిసి రోడ్డు పనులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రామాణాలు పాటించాలని పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పి కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,ఉప సర్పంచ్ అజీజ్,ఎంపిటిసి అంబాజీ ,వార్డు సభ్యులు యాదయ్య,శ్రీను,జంగయ్య,నాయకులు వెంకటయ్య,రాజు, రవి,సుల్తాన్,నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

**తలకొండపల్లి మార్చి5,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా నిర్మిస్తున్న పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఆదివారం నిరుపేద కుటుంబానికి చెందిన వి.రాములు గౌడ్,బోదాసు బసవయ్యల ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల ట్రస్ట్ ద్వారా సిమెంట్ ,ఇసుక ఇప్పించారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు,ఉప సర్పంచ్ రవి,సురేందర్,వెంకటయ్య,వార్డు మెంబర్ అసద్ పాండు, నరసింహ, రాములు,జంగయ్య,శంకర్,టి.రవి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త మృతి పట్ల కంట తడిపెట్టిన వీర్లపల్లి


వీర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల బాలయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యం చెబుతున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ మార్చి5,ప్రభాతవార్త :**
నందిగామ మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త పాలకొండ బాలయ్య గౌడ్ (45),అకాల మృతి పట్ల టి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే బాలయ్య గౌడ్ మృతి పార్టీకి తీరని లోటని విచారం వెలిబుచ్చారు.ఈ సందర్భంగా బాలయ్య గౌడ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అధైర్య పడొద్దు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు.పరామర్శించిన వారిలో వీర్లపల్లి వెంట వీర్లపల్లి సర్పంచ్ తనయుడు సి.నర్సింలు,మాజీ ఎంపిటిసి శేఖర్ గౌడ్,నందిగామ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,దేపల్లే కుమార్ గౌడ్,వార్డు మెంబర్లు మల్లేష్,శ్రీశైలం,రాఘవేందర్,ఎం.సుధాకర్ గౌడ్, సి.మల్లేష్,నరేష్,సీతారాం,తదితరులు పాల్గొన్నారు.మృతుడు బాలయ్య గౌడ్,భార్య అరుణమ్మను,తల్లీ సత్యమ్మను,కుమారుడు శ్రవణ్ గౌడ్‌కు వీర్లపల్లి ధైర్యం చెప్పారు.

## వ్యర్థాలతో ప్రాజెక్టు..ప్రశంసాపత్రాల అందజేత


విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న స్వచ్ఛసర్వేక్షన్ ఇంచార్జ్ యోగేశ్, ప్రిన్సిపల్ అనురాధ, డైరక్టర్ రవికుమార్

**ఘట్‌కేసర్, మార్చి 5, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లో స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా 2022-23 సంవత్సరానికి గాను విద్యార్థులు చేసిన ప్రాజెక్టుకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్ మినర్వా గ్రామర్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు వ్యర్థాలతో ప్రాజెక్టు చేయగా మున్సిపల్ స్వచ్ఛసర్వేక్షన్ ఇంచార్జ్ యోగేశ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. వేస్ట్ మెటీరియల్ నుంచి ప్రాజెక్టు తయారు చేయడానికి విద్యార్థులను ప్రోత్సహించిన ప్రిన్సిపల్ వేల్పుల అనురాధ, డైరక్టర్ రవికుమార్, టీచర్లను అభినందించారు. విద్యార్థులు అర్షియఅంజుమ్, తమన్నా, వైష్ణవి, శ్రీజ,కె.మేఘ,షహమున్నిసా,రాంచరణ, సంపత్,అక్షర,హర్షిత, ఎస్‌కె. అర్మాన్, అలిషాపర్వీన్‌లు స్వచ్ఛసర్వేక్షణ్ పత్రాలను అందుకున్నారు.


పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును ఆదివారం సందర్శించిన చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, చేవెళ్ల మండల బిఆర్ఎస్ యువజన నాయకుడు వనం లక్ష్మీకాంత్‌రెడ్డి (చేవెళ్ల - ప్రభాతవార్త)

# రాహుల్ సందేశం ప్రతి ఇంటికి తీసికెళ్దాం

### -కాంగ్రెస్ కార్యకర్తలకు వీర్లపల్లి దిశానిర్ధేశం


మామిడిపల్లీలో కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న వీర్లపల్లీ శంకర్

**నందిగామ మార్చి5,ప్రభాతవార్త :**
దేశాన్ని ఎకం చేసేందుకు కన్యా కుమారి నుండి కశ్మీర్ దాక నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సందేశాన్ని ఇంటింటికి చెరవేయడమే కాంగ్రెస్ పాదయాత్ర లక్ష్యమని అందుకు ప్రతి కార్యకర్త ప్రతి ఇంటి గడపగడపకు చెరవేయాలని టిపిసిసి ప్రధాన కార్యకర్శి, షాద్‌నగర్ కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు.ఆదివారం నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో జరిగిన శ్రీ మల్లీఖార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆయన మామిడిపల్లీ కాంగ్రెస్ యువ నాయకుడు నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు..బిజెపి ప్రభుత్వం దేశాన్ని విడగొట్టెందుకు ప్రయత్నిస్తుంటె రాహుల్ గాంధీ నాలుగు వేల కిలోమీటర్లు నడిచి దేశాన్ని ఎకం చేసేందుకు కృషి చేశారన్నారు.డిల్లీలో మోడీ,తెలంగాణలో కెసిఆర్ ప్రజలను అణగతొక్కుతున్నారని,కుల,మత వర్గాల విభేదాలను సృష్టిస్తున్నారని మండిపడ్డారు.ఎదిఎమైన వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు నడుం బిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకుడు అందె మోహన్,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,దేపల్లే కుమార్ గౌడ్,బోమ్మగల్ల నర్సింహ్మ,చిందం నర్సింలు, సీతారాం,సి.మల్లేష్, జంగయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్కేపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఎన్నికలు



**మొయినాబాద్ మార్చి5,ప్రభాతవార్త :**
భారత రాజ్యాంగా నిర్మాత డా. బాబాసాహేబ్ అంబేద్కర్ లేకుంటే ఈ రోజు మనం లేమని, అడవి జంతువుల కంటే హీనంగా మనను ఈ సమాజం చూసుండేదన్నారు, ఆదివారం మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఎన్నికలు పెద్ద ఎత్తున జరిగాయి, వందల మంది యువకులు ఓటువేయడానికి ఉత్సాహం చూపించారు, గ్రామంలోని ఎస్సీ పెద్దలందరు కలిసి యువకులను అంబేద్కర్ సిద్దాంతాల వైపు నడవాలని అందుకు మా సహకారం ఎప్పుడు మీకు ఉంటుందని తెలియజేశారు, గ్రామ పెద్దల సమక్షంలో అంబేద్కర్ యుత్ ఎన్నికలు జరిగాయి, అధ్యక్ష పదవి కోసం చేవెళ్ల ప్రశాంత్, యోంగని శివకుమార్ 45 ఓట్ల మోజార్టీతో గెలుపోందారు, ఈ సందర్బంగా శివ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘాల కోసం ఎన్నికలు జరిగే పరిస్థితి ఏర్పడిందంటే అంబేద్కర్ ఎంత మంది మదిలో చిరస్థాయిగా నిలిచారో అర్దమౌతుందన్నారు, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా దన్యవాధాలు తెలుపుతు అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తానని, అంబేద్కర్ యోక్క ఆలోచన విధానంతో ప్రతి ఒక్కరిని తట్టి అంబేద్కర్ సిద్దాంతాల వైపు నడిపిస్తానని ప్రమాణం చేశారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసారు, అధ్యక్షులుగా ఎన్నికైన శివకుమార్‌ను సన్మానించారు, ఉపాధ్యాక్షుడుగా న్యాలట రాజేంద్ర ప్రసాద్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్బంగా పెద్దలు మాట్లాడుతూ పోటి సమయంలో గెలుపోటములు సహజమేనని గెలిచిన వోడినా అందరుకలిస్తేనే అంబేద్కర్ సిద్దాంతాలను ముందుకు తీసుకెళ్తామని, ఇలాగే ప్రతి సారి యువకులంతా ముందుకురావాలని అన్నారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం యువకులు తధితరులు పాల్గోన్నారు.

# అమ్మోరు తల్లుల దీవెనలు అందరిపై ఉండాలి

### -బోనాల వేడుకల్లో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్


బోనాల వేడుకల్లో పాల్గొన్న జడ్పివైస్ చైర్మన్,సర్పంచ్,తదితరులు దృశ్యం

**నందిగామ మార్చి5,ప్రభాతవార్త :**
జగజ్జగని అమ్మోరు తల్లుల దీవెనలతో అందరు సంపూర్ణ ఆరోగ్యంతో, ఐష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో ఉండేలా దీవించమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలు అమ్మవారిని వేడుకున్నారు. నందిగామ మండల కేంద్రంలోని 2,3 వార్డులలో ఉన్న ఎల్లమ్మతల్లీ, మైసమ్మ తల్లీ దేవతలకు పూజలు చేశారు.రెండు వార్డులలో సిమెంట్ రోడ్ల నిర్మాణ సమయంలో అమ్మవారి గుడులను నిర్మించి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

**భక్తిశ్రద్ధలతో బోనాల ఉరేగింపు ...**

కొలిచే భక్తుల కొంగు బంగారమై భక్తుల కోరికలు నెరవేర్చే అమ్మోరు తల్లులకు 2,3 వార్డులో కాలనీ వాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలను ఉరేగించారు. గోల్ల కురుమల డోలు మోతలు,పోతురాజుల విన్యాసాలు,ఆటపాటల మధ్య మహిళలు శోభాయమానంగా అందంగా అలంకరించిన బోనాలు ఊరేగించారు.మొదట బోడ్రాయికి పూజలనంతరం ఎల్లమ్మ,మైసమ్మ తల్లులకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.ఈ వేడుకల్లో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య, వార్డు సభ్యులు బి.శ్రీనివాస్ రెడ్డి,ఈశ్వర్ యాదవ్,డైరెక్టర్ దార సురేష్, నాయకులు నెరేళ్ల బాల్ రెడ్డి,గోవు పెంటయ్య,నెహ్రూ బాబు,గోవు మల్లేష్,గోవు యాదయ్య,కావలి చంద్రయ్య,గోవు గుంపై గ్రామస్థులు,కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చిడతల భజన కార్యక్రమం


కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి మార్చి5,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీ కృష్ణ మండలి ఆధ్వర్యంలో చిడతల భజన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనిఆస్ యాదవ్‌తో పాటు ఐఖ్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి,అర్జున్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.....అంతరించిపోతున్న కళామతల్లీ ఆట పోటీలను గ్రామంలో నిర్వహించడం ఆనందాయకంగా ఉందని ఈ చిరుతల భజన పోటీలను ఆటపాటలతో నిర్వహించడంతో గ్రామ ప్రజలు ఆనందాలతో ,ఉత్సాహాలతో వీరన్నపల్లి గ్రామం వెల్లువిరిసిందని ఆయన అన్నారు.అదే విధంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భజన సభ్యులకు 21వేల రూపాయలతో తయారు చేయించిన చిడుతలను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి లింగం గౌడ్,గట్టుఇప్పలపల్లి సర్పంచ్ జయ్యమ్మ వెంకటయ్య,మండల టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి నాయకులు కృష్ణయ్య,రేణు రెడ్డి ,శరత్ చంద్ర శర్మ,డేవిడ్,ఎదుల రాజు,గోవర్ధన్ గౌడ్,రాజు గుప్తా,రవి,శివ యాదవ్, మల్లేష్,రవి,శ్రీశైలం ,శ్రీను,సాయి,కృష్ణ,భజన బృందం,గ్రామస్థులు,పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం


సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 5,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడ గ్రామ పంచాయితీలో ఆదివారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ గూడ వెంకటస్వామి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహకారంతో గ్రామంలో సిసి రోడ్డు పనులు అధికంగ చేపట్టినటున్ల ఆయన తెలిపారు. గ్రామంలోని ఆయా కాలనీలో సిసి రోడ్లు వేయడం వల్లన కాలనీలు శుబ్రంగ తయారు అవుతున్నాయని, కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, కో ఆప్షన్ మెంబర్ కోనెరు నర్సింగరావు, నాయకులు వెంకటేష్, అజ్మీరి, తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడికి త్రుటిలో తప్పిన ప్రమాదం

**తలకొండపల్లి మార్చి5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హర్యా నాయక్ తండా సర్పంచ్ గోపాల్ నాయక్‌కు శుక్రవారం రాత్రి కడ్తాల్ మండల పరిధిలో 9 గంటలకు కడ్తాల్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరి వెళుతుండగా అడవి పంది ఆకస్మాత్తుగా రోడ్డుపైకి వచ్చేయడంతో కారు అడవి పందికి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.కారులోని బెలూన్లు ఓపెన్ కావడంతో గోపాల్ నాయక్ సురక్షితంగా బయటపడ్డారు,కారు బాగా డ్యామేజ్ అయినది.

## భక్తి భావన అలవర్చుకోవాలి


బీరప్ప దేవాలయం వద్ద ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 5,(ప్రభాతవార్త):**
సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి భావన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ గ్రామంలోని ఎల్కగూడ గ్రామంలో బీరప్ప జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులందరు ఐఖ్యంగ ఉండి పండుగలు జరుపుకోవాలని సూచించారు. దైవ భక్తి ఉన్నవారు ఇతరులకు హాని తలపెట్టరని తెలిపారు. గ్రామ దేవతలను పూజించాలని ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కొండి యాదయ్య, రమేష్, రాములు,మాణెయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కువ ఉపాధి కల్పిస్తున్న రంగం రియలేస్టేట్ మాత్రమే

**మొయినాబాద్, మార్చి 5, ప్రభాతవార్త :**
భారత దేశంలో వ్యవసాయం రంగం తరువాత ఎక్కువ ఉపాధినిస్తున్న రంగం రియలేస్టేట్ రంగమే అని, దేశ ఆర్థిక అభివృద్ధికి రియల్ ఎస్టేట్ ఎంతో దోహదపడుతుందని ప్రముఖ లైఫ్ కోచ్ ఏబిఎన్ ఎల్పీ ట్రైనర్ ఎమోషనల్ ఇంటెలిజెన్స్ సైకాలజీ మరియు రియల్ ఎస్టేట్ ట్రైనింగ్ నాచురోపతి ప్రాక్టీషనర్ ,డా.శివకుమార్ అన్నారు, ఆదివారం మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో మీమాంస వెల్‌నెస్ రిసార్టులో ఈ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా డా. శివకుమార్ మాట్లాడుతూ వృత్తిపరమైన అవగాహన లేక రియల్ రంగంలో స్థిరాస్తి అమ్మకందారుకు కోనుగోలుదారుడికి చాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు, అందుకే రియల్ ఎస్టేట్ రంగంలో సుమారు,17 సంవత్సరాలుగా సుదీర్ఘ అనుభవం ఉండి గత మూడేళ్లుగా వేలాది మందికి రియాల్టీ అమ్మకాలకు సంబంధించిన మార్కెటింగ్ పై వృత్తిపరమైన శిక్షణ ఇస్తున్నానని తెలిపారు. నేను శిక్షణ ఇచ్చిన వారిలో ప్రస్తుతం సుమారుగా 500 మంది విజయవంతంగా వారు రియల్ ఎస్టేట్ సెటఅయ్యారన్నారు, రియల్‌ఎస్టేట్ మాత్రమే కాకుండా ఆరోగ్యం కోసం అజీజ్‌నగర్ తో పాటు నాగర్‌కర్నూల్, గోవా, తిరుపతిలో మిమాంస వెల్‌నెస్ రిసార్టులు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు, శిక్షణ కార్యాక్రమానికి దాదాపు రెండు రాష్ట్రాల నుండి 2 వేల మంది హాజరయ్యారు,

## బోరు మోటారు ఏర్పాటు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 5,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామం శివారులో గల ఎల్లమ్మ దేవాలయం వద్ద సింగిల్ ఫెజ్ బోరు మోటారును కొందుర్గు మండల జడ్పిటీసి తనయుడు రామకృష్ణ ఏర్పాటు చేశారు. దాదాపు 27వేల వ్యయంతో బోరు మోటారు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దేవాలయం వద్దకు వస్తున్న భక్తుల నీటి ఎద్దడిని తీర్చేందుకు బోరు మోటారు ఏర్పాటు చేసినట్లు ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, మల్లయ్య, యాదయ్య, అంజయ్య, శ్రీశైలం, గోపాల్, శేఖర్, ప్రవీన్, కుమార్, యాదగిరి తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈదమ్మతల్లి కల్యాణం


ఈదమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, మార్చి05, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈదమ్మతల్లి మందత కళ్యాణాన్ని ఆదివారం భక్తులు కన్నులపండువగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజులుగా ఈదమ్మతల్లి ఆలయం వద్ద ప్రత్యేక ఉత్సవాలు కొనసాగుతున్నాయి. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, గ్రామ సర్పంచ్ శ్రీపాతి రజిత శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఈదమ్మతల్లి మందతను దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ నిర్వహకులు జైపాల్‌యాదవ్, శ్రీపాతీలను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ నిట్టనారాయణ, రాంనుంతల సర్పంచ్ సోన శ్రీనునాయక్, గ్రామస్థులు రంగయ్య, వెంకటరామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేశ్‌నాయక్, వడ్డె వెంకటేశ్, విఠాయిపల్లి రమేశ్, పూసలి భాస్కర్, ఆర్కేరవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యులమవుతాం

### -ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎస్. రాఘవేందర్‌రెడ్డి



**ఆమనగల్లు, మార్చి5, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో గౌడ సామాజిక వర్గం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఎల్లమ్మతల్లి, శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయాల నిర్మాణంలో ఐక్యత ఫౌండేషన్ తమవంతు తోడ్పాటునందిస్తుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే కల్వకుర్తి నియోజకవర్గంలోని పురాతాన దేవాలయాలను అభివృద్ధి పరచడమే కాకుండా నూతన దేవాలయాల నిర్మాణంలో భాగస్వామ్యులమవుతున్నామని వివరించారు. ఆదివారం ఆకుతోటపల్లి గ్రామంలో గౌడ సామాజిక వర్గం చేపట్టిన కాటమయ్య దేవాలయ నిర్మాణ పూజలలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. అంతకు ముందు గౌడ సంఘం తరుపున గ్రామపెద్దలు, మహిళలు సుంకినికి మార్యదపూర్వకంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈమేరకు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సుంకిని రాఘవేందర్‌రెడ్డి కాటమయ్య గుడి నిర్మాణానికి సహకరిస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శేఖర్‌గౌడ్, నరసింహాగౌడ్, వి. రామన్‌గౌడ్, చంద్రమౌళిగౌడ్, వల్లభదాసు తిరుపతయ్యగౌడ్, అంజయ్యగౌడ్, బాలయ్యగౌడ్, జంగయ్యగౌడ్, వెంకటయ్య గౌడ్, కృష్ణగౌడ్, శ్రీనుగౌడ్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో ఫార్మసీ ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ శిక్షణ


ఏయూలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు

**ఘట్‌కేసర్, మార్చి 5, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 27 నుంచి మార్చి 4 వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ ఫార్మసూటికల్ రిసెర్చ్ అండ్ డ్రగ్ డవలప్‌మెంట్ అనే అంశంపై వారం రోజుల పాటు హైబ్రిడ్ పద్ధతిలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈశిక్షణలో భాగంగా ఫార్మసీ, ఐటీ రంగంలోని ప్రముఖ శాస్త్రవేత్తలు, నిపుణలు, అధ్యాపకులు శిక్షణ అందించారు. ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధభక్షి మాట్లాడుతూ ఆర్టిపిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగానికి ఫార్మసీ రంగంలో వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎపిటిఐ ఉమెన్స్ ఫోరమ్ ఈస్ట్ కోఆర్టినేటర్ డాక్టర్ కవితరెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ ఎఐ కంప్యూటర్ ఎయిడెడ్ డ్రగ్ డిజైన్ ఇన్ ఫార్మసీ రెసెర్చ్ అనే అంశంపై మాట్లాడారు. రివైవ్ లెఫ్ ఇన్నోవేషన్ సీఈఓ కట్కం ప్రకాష్ ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ 3 డి ప్రింటింగ్ అనే అంశంపై మాట్లాడారు. డాక్టర్ ఎ.ఓబులేష్, మనోరంజన్‌దాస్, కృష్ణమోహన్, రవికుమార్, సూర్యకాంతం, రాజశేఖర్‌రెడ్డి, దీపికలు పాల్గొని వివిధ కళాశాలల అధ్యాపకులకు శిక్షణ అందించారు. ఈకార్యక్రమంలో ఫార్మసుటికల్ విభాగం అధ్యాపకులు ఆనంద్, మహంతి, స్వప్న, హిమబిందు, రాజేంద్రకుమార్, మౌనిక, ప్రవణ్, నిరిష, స్వేత తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి దేవుని పడకల్‌లో బ్రహ్మోత్సవాలు

**తలకొండపల్లి మార్చి5,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో సోమవారం నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ కార్యనిర్వహణ అధికారి మోహన్ రావు తెలిపారు.ఈ నెల 6న అభిషేకం,అంకురార్పణ,7న ధ్వజారోహణం పారాయణారులు ప్రారంభం రాత్రికి సింహ వాహన సేన,8న పారాయణాలు హంస వాహనం హోమం హనుమంత వాహనం 9న హోమం గరుడసేన ఎదుర్కొలు మంగళ హారతులు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో 10న అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు,అశ్వ వాహనం,లంక దహనం ప్రభలు తిప్పుట,13న చక్రతీర్థం ఎడ్ల పందెం గుండు లాగుడు పోటీలు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



దేవునిపడకల్‌లోని దేవాలయం
దేవాలయంలోని వెంకటేశ్వర స్వామి విగ్రహాలు

## ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలను సృష్టిస్తారు

**మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి**

**చిక్కడపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:** ప్రతిభ ఉన్న వారిని గుర్తించి ప్రోత్సహిస్తే వారు అద్భుతాలను సృష్టిస్తారని తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ కేంద్ర మంత్రి, డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. సెల్‌వాడకాన్ని తగ్గించుకోవాలని, చదువుకు ప్రాధాన్యత ఇవ్వడం, పుస్తకపఠనంపైనే దృష్టిని విద్యార్థినీ విద్యార్థులు కేంద్రీకరించాలని అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం లో సెయింట్ ఆడమ్స్ స్కూల్ వార్షికోత్సవ సభకు డాక్టర్ వేణుగోపాలచారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. స్కూల్ ప్రిన్సిపల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ శ్రీభాష్యం శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన ఈ సభ జరిగింది. డాక్టర్ వేణుగోపాలాచారి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తు కోసం వారికి సమయాన్ని కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ పిల్లలు ఏ రంగాల్లో రాణిస్తారో వారిని ఆ రంగంలో ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు కిషోర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లి నాగేశ్వరరావుకు సన్మానం

**చిక్కడపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:** దక్షిణమధ్యరైల్వే జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా(జెడ్ఆర్‌యుసిసి) నియమితులైన అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావును ఘనంగా సత్కరించే కార్యక్రమం ఆదివారం మాతా వాకర్స్ క్లబ్ నల్లకుంట, పద్మాకాలనీ కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక పద్మాకాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యసలహాదారు రామలింగేశ్వరరావు, లింగాప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. గత 24 సంవత్సరాలుగా వికలాంగుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించడంతో పాటు గతంలో కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ సభ్యుడిగా, పలు కేంద్ర ప్రభుత్వ కమిటీల్లో రాష్ట్ర కమిటీ సభ్యులుగా నాగేశ్వరరావు పనిచేశారన్నారు.

## బహుజన మేధావి బూర నర్సయ్యగౌడ్

**చిక్కడపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:** బహుజన మేధావి బూర నర్సయ్యగౌడ్ అని తెలంగాణ కల్లుగీత సంఘాల సమన్వయకమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలికట్టె విజయ్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. మాజీ ఎంపి బాలగౌని బాలరాజ్‌గౌడ్‌ను కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూర నర్సయ్యగౌడ్ దళిత బహుజన ఐక్యత కోసం ఎంతో కృషి చేశారని, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. బహుజన మేధావిగా గుర్తింపు పొంది ఆసియా ఖండంలో గొప్ప డాక్టర్‌గా పేరును సంపాదించారని అన్నారు. అణగారిన వర్గాలకు తన సేవలు కొనసాగించాలని వారు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చౌగోని శ్రీనివాస్‌గౌడ్, హరిశంకర్‌గౌడ్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులను, సాంస్కృతిక సంస్థలను ప్రోత్సహించాలి

**చిక్కడపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:** కళాకారులను, సాంస్కృతిక సంస్థలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. గ్రేటర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, యురానెస్ ఇన్, లిటిల్ మ్యుజిషియన్స్ సహకారంతో నవహృదయరాగం ఆధ్వర్యంలో తెలుగు, హిందీ సినీసంగీత విభావరి కార్యక్రమం శనివారం చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ గాయకుడు, స్వరకర్త, లిటిల్ మ్యూజిషియన్స్ అధినేత కొమాండూరి రామాచారి, వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, గౌరవ అతిథులుగా గ్రేటర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ సిఎండి సయ్యద్ ఇమామ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.నర్సయ్య, మార్కెటింగ్ డైరెక్టర్‌లు పులిపాటి సుధాకర్, కోలా బాబురావు, కాకునూరి సుధాకర్, పి.జయపాల్‌రెడ్డి, కె.వెంకటేశ్వర్లు, తదితరులతో పాటు శ్రీరామ సాంస్కృతిక సంస్థ అధినేత గొర్తి చంద్రశేఖర్ తదితరులు పాల్గొని అద్భుతంగా గానం చేసిన గాయనీ, గాయకులను అభినందించి సత్కరించారు. సంగీత విభావరిలో గాయనీ గాయకులు అద్దేపల్లి శ్రీమన్నారాయణ, కృష్ణజవహర్ పులిపాక, అద్దేపల్లి ప్రశాంత్, శ్రీకాంత్, డి.ఆంజనేయులు, బి.శ్రీనివాస్, శోభ, సునీత, మాధవి, ఎం.హేమలత, ఇ.శ్రీరాణి, కె.కవిత నందన్,శ్రీవల్లీ సుహాసిని తదితరులు అద్భుతంగా గానం చేశారు. కీబోర్డుపై సూర్యతేజ, రిథమ్ ప్యాడ్స్‌పై శివరామ్, తబలపై అనీల్ వాద్యసహకారాన్ని అందించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పొలిశెట్టి నాగేశ్వరరావు వ్యవహరించారు.

## మండుతున్న ఎండలతో అల్లాడి పోతున్న ప్రజలు

**చార్మినార్,మార్చి 5 ప్రభాతవార్త :** వేసవి కాలం ప్రారంభం కావటంతో ప్రజలు ఎండ వేడిమిని తట్టుకోలేక పోతున్నారు.మార్చి నెలలోనే ఎండలు తీవ్రంగా ఉండటంతో మే నెలలో ఉష్ణోగతలు ఎంత పెరిగిపోతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఉదయం ఎనిమిది గంటలకే భగభగ మని ఎండలు మండు తున్నందున ప్రజలు బయటకు రావటానికి భయపడుతున్నారు.పగటి పూట ఎండ రాత్రి వేళ చల్లగా ఉండటంతో ఉష్ణోగతలు మార్పులు వల్ల జబ్బులతో సతమతమవతున్న రోగులు ఇబ్బందుల పాలవుతున్నారు.ప్రజలు ఎండ వేడిమి నుంచి కాపాడుకోవటానికి టోపీలు ధరిస్తున్నారు.ఇంటి నుంచి పనులు మీద బయటకు వెళ్లె ప్రజలు,పాఠశాలలు,కళాశాలలకు విద్యార్దులు సైతం ఎండలు నుంచి రక్షించు కోవటానికి తలకు తమకు ఇష్టమైన టోపీలు ధరిస్తున్నారు.వేసవి కాలం సందర్భంగా మహ్మద్ క్యాప్‌మార్ట్‌తో పాటు పలు షాపులలో జోరుగా టోపీల విక్రయాలు జరుగుతున్నాయి. ఎండ కారణంగా మధ్యాహ్నం సమయంలో ప్రజలు ఇండ్లకే పరిమితమవుతున్నారు.ప్రజలు ఎసిలకు అతుక్కు పోతున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు

**అఫ్జల్‌గంజ్,మార్చి 5ప్రభాతవార్త:** మాసబ్ ట్యాంకు పోచమ్మబస్తీ ప్రజలు డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి 27వ ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ల అర్పించారు. ఈసందర్బంగా టిఎస్‌జిఎ విద్యాశాఖ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ మాట్లాడుతూ నేటి యువతి,యువకులకు అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ విలువలను తెలియ చేయడానికి గత 27 వారాలుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు,భాద్యతలు నేటి యువత,యువకులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈకార్యక్రమంలో స్థానిక బస్తీ వాసులు అనిల్‌కుమార్, కొండ రవీందర్,ఎస్. వెంకటేష్, అనిల్‌శివ,మహేష్‌గౌడ్,నరేష్ గౌడ్,పి.శ్రీనివాస్,ఆర్.కె.సత్యనారాయణ, యాదయ్య,శ్రీహరి, అక్రమ్,గౌస్, ఖలీం,నర్సింగ్,అన్వర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాదు గౌతనగర్‌కు చెందిన చుక్కల వేణుకుమార్ ప్రత్యేకంగా నిరుపేదల దివ్యాగులను 399 మందిని శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం ప్రత్యేకంగా టికెట్స్ బుక్ చేసి తీసుకొనిపోతున్న కార్యక్రమానికి బిజెపి నాయకుడు మురళీధర్ రావు ,దైవజ్ఞశర్మ హాజరైనారు.

## రాష్ట్రంలో విద్యా విధానాన్ని జాతీయం చేయాలి

**జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్**

**సైఫాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు ఫీజులను దండుకుంటున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విద్యా సంస్థలు ర్యాంకుల కోసం విద్యార్థులను మానసికంగా హింసించడం వల్లనే ప్రతి ఏడాది వందలాది మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అయిన సిఎం కెసిఆర్ గుండె కరగడం లేదని, చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శించిన దాఖలాలు లేవని ఆరోపించారు. ఆదివారం తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన బిసి విద్యార్థి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు కార్పోరేట్, ప్రైవేటు విద్యా సంస్థలతో కుమ్మక్కై భాగస్వామ్యలైనారని అందువల్లనే ఆ సంస్థలపై ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. గత మూడేళ్ళ నుంచి ప్రభుత్వం విద్యార్థుల ఫీజుల రీయంబర్స్‌మెంట్ చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థుల చదువులు మానేసి వేరే పనులు చేసుకుంటున్నారని, విద్యార్థులను చదువులకు దూరం చేసేందుకు బర్రెలు, గొర్రెలు, చేప పిల్లలు పంపిణీ చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. విద్యను జాతీయం చేయాలని ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. వారంపదిరోజుల్లోగా ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే సహించేది లేదని సిఎం కుర్చీ కోసం ఉద్యమిస్తామని జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. అనంతరం ఆయన తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గిడుగు మహేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సాయితేజను నియమించారు. వారం రోజుల్లో పూర్తి కార్యవర్గాన్ని ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, నాయకులు విక్రమ్‌గౌడ్, గుడూరు భాస్కర్, బడేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్ మహమ్మారిని తరిమి కొట్టాల్సిన అవసరం ఉంది

**రిటైర్డ్ ఐఎఎస్ పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.పద్మనాభయ్య**

**సైఫాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** మహిళలను ప్రాణాలను హరించి వేస్తున్న రొమ్ము క్యాన్సర్ మహమ్మారిని తరిమి కొట్టాల్సిన అవసరం ఎంతైన ఉందని రిటైర్డ్ ఐఎఎస్ పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.పద్మనాభయ్య పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది ప్రపంచ వ్యాప్తంగా రొమ్ము క్యాన్సర్ వల్ల లక్షలాది మంది మహిళలు మృత్యువాత పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్‌పై ఆదివారం రవీంద్రభారతిలో జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రొమ్ము క్యాన్సర్‌పై మహిళలు పూర్తిగా అవగహన చేసుకోవాలన్నారు. సకాలంలో చికిత్సలు చేయించుకుని ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. మద్యాపానం, దుమపానం వల్ల ఆనేక మంది క్యాన్సర్ బారిన పడి చనిపోతున్నారని, తొలిదశలోనే క్యాన్సర్‌ను గుర్తించి చికిత్స చేయించుకుంటే ప్రాణాలను కాపాడుకోవచ్చునని సూచించారు. ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పి.రఘురాం ప్రసంగిస్తూ దేశంలో ప్రతి మహిళ నాలుగు నిమషాలకొకసారి రొమ్ము క్యాన్సర్‌కు గురవుతున్నారని, ప్రతి 8 నిమషాలకు ఒక మహిళా చనిపోతున్నారని, ప్రతి ఏడాది రెండు లక్షల మంది మహిళలు రొమ్ము క్యాన్సర్‌కు గురైతే వారిలో లక్ష మంది చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 40 సంత్సరాలు దాటిన ప్రతి మహిళా ప్రతి ఏడాది రొమ్ముపై పరీక్షలు చేయించుకోవాలని, తొలిదశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే నయం అవుతుందన్నారు. తమ సంస్థ గ్రామాల్లో రొమ్ము క్యాన్సర్‌పై మహిళలకు అవగాహన కల్పిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూట్యూబర్ గంగవ్వ, ఉషాలక్ష్మి తదితరుల పాల్గొన్నారు.

## బిసిలు పోరాడి హక్కులను సాధించుకోవాలి

**ఈటల రాజేందర్ పిలుపు**

**సైఫాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** అడుక్కుంటే వచ్చేవి హక్కులు కాదని పోరాడి హక్కులను సాధించుకోవాలని బిజెపి శాసన సభ్యుడు, రాష్ట్ర మాజీ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. బిసిలు తమ హక్కులు, అధికారాలు ఇతరుల చేతుల్లో పెట్టి అడుక్కోవడం ఎంటని చెప్పారు. బిసి సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం బిర్లా ప్లానిటోరియంలో జరిగిన బిసి వృత్తి సంఘాల సమాఖ్య అభివృద్ధి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రస్తుతం విద్యా వ్యవస్థ ప్రైవేటుపరం అయ్యిందని, డబ్బున్న వారి పిల్లలు కార్పోరేట్ సంస్థల్లో డబ్బులు లేని వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం కేంద్ర క్యాబినేట్‌లో ఓబిసిలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టిలను మంత్రులుగా నియమించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 17 శాతం మాదిగలు ఉంటే ఒక్కరికి మాత్రమే మంత్రి పదవి ఇచ్చారని వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతిసిందన్నారు. ప్రొఫెసర్ తిరుమలి మాట్లాడుతూ జనాభాలో 50 శాతం బిసిలు ఉంటే రాజకీయంగా వెనుకబడ్డారని విచారం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ వెంకటనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెడ్లు ఆర్థికంగా ఎదిగారని, ప్రస్తుతం వెలమకులస్తులు ఆదిపత్యం నడుస్తున్నదని ఆరోపించారు. ప్రతి శాఖలో వెలమ కులస్తుల ఆధిపత్యం నడుస్తున్నదని, బిసిలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## నేడు ఎ.ఎల్.మల్లయ్య సంస్మరణ సభ

**సైఫాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య మాజీ ఛైర్మన్, తెలంగాణ గంగపుత్రుల సంఘం అధ్యక్షుడు స్వర్గీయ ఎ.ఎల్.మల్లయ్య సంస్మరణ సభ సోమవారం ఉదయం 11 గంటలకు లోయర్ ట్యాంక్‌బండ్‌లోని బిఎస్ఆర్‌వి నాయుడు జూనియర్ కళాశాల ఆడిటోరియంలో జరుగుతుందని సంఘం తెలిపింది. ఈ సభకు సంఘం ప్రధాన కార్యదర్శి గడప శ్రీహరి అధ్యక్షత వహిస్తారని, సభలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు మోపదేవి వెంకటరమణ, పాండిచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, ఎపి మాజీ మంత్రి కొల్లు రవీందర్, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు, మాజీ ఎంపి మందడి అంజన్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొంటారని సంఘం ఒక ప్రకటనలో పేర్కొంది.

## ఘనంగా సెయింట్ ఆంథోనీస్ పాఠశాల 23వ వార్షికోత్సవ వేడుకలు

**పేట్‌బషీరాబాద్,మార్చి5 ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి సెయింట్ ఆంథోనీస్ ఉన్నత పాఠశాల 23వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వార్షికోత్సవ వేడుకలకు కార్మికశాఖా మంత్రి మల్లారెడ్డి, ఐఏఎస్ అధికారి మల్లవారపు బాలలత ముఖ్య అతిథులుగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని, ప్రతి రోజు వారితో కొంత స మయం గడపాలని, అంతేకాకుండా పిల్లలకు క్రమశిక్షణ, ఉన్నత విలువలు, అంకిత భావాలను పెంపొందించాలన్నారు. అనంతరం ఐఏఎస్ అధికారి బాలలత మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు, పెద్దలను గౌరవించాలని, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల చైర్మన్ నరిశెట్టి సుందరరాజు మాట్లాడుతూ పాఠశాల 2000వ సంవత్సరంలో ప్రారంభించామని, ఈ పాఠశాల ప్రారంభం నుంచి నేటి వరకు సంస్థ ఎదుగుదలకు సహకరించిన ఉపాధ్యాయులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, నాటక, నాట్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ముఖ్యంగా వేడుకల చివరలో పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందరరాజు ఛత్రపతి శివాజీ వేషధారణ అందరిని ఆకట్టుకుంది. ఈ వేడు కల్లో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నరిశెట్టి సరిత, ప్రిన్సిపల్ షర్మిళ క్రిస్టీ పాల్గొన్నారు.



కొంపల్లిలో జరిగిన మైన్స్ ఎన్‌వర్‌మెంట్ మరియు మినరల్ కనసర్‌వేషన్ కౌన్సిల్ హైదరాబాద్ వారు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమ దృశ్యం

# పేదల కష్టాలు తెలిసిన నాయకుడు సిఎం కేసీఆర్

## శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు

**యూసుఫ్‌గూడ, మార్చి 05, ప్రభాతవార్త**

పేదల కష్టాలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అనీ ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా ముందుకు తీసుకువెళుతున్నారని శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం అల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో గాయత్రినగర్‌లోని చంద్రాగార్డెన్‌లో ఏర్పాటు చేశారు. స్థానిక కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 9సంవత్సరాలలో నియోజకవర్గంలోని తొమ్మిది డివిజన్‌ల పరిదిలో మహిళా కార్పొరేటర్‌గా సబీహాగౌసుద్దీన్ అహర్నిశలు డివిజన్ పరిదిలోని ప్రజా సమస్యలపై అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ఎంతో కృషి చేస్తుందని అభినందించారు. గతంలో ఈ డివిజన్ పరిది ప్రాంతంలో నీటి సమస్య అధికంగా ఉండేదని ప్రజలంతా కుండలతో ధర్నాలు నిర్వహించేవాళ్ళన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు మంచినీటి కష్టాలు, కరెంటు కష్టాలు పూర్తిగా తొలగిపోయాయని అన్నారు. దాదాపు 150 కోట్లతో ఫ్లైయవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరిగిందని తాము చేసిన అభివృద్ధిగురించే చెబుతామని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలను మోదీ జీరో అకౌంట్ తీసుకోవాలని అందులో డబ్బులు వేస్తామని ప్రజలకు మాయ మాటలతో మోసగించారని అన్నారు. డివిజన్ ప్రాంతంలో ఇప్పటివరకు షాదీముబారక్ కళ్యాణ లక్ష్మీ, 2070మందికి ఇవ్వడం జరిగిందని ముఖ్యమంత్రి సహాయనిది 236మందికి ఫించన్లు 7వేల370మందికి రెండు బస్తీ దవాఖానాలు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. దేశంలో 18రాష్ట్రాలలో బిజెపి పార్టీ అధికారంలో ఉందని మరి కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారంలో ఉందని ఐనా ఏఒక్క రాష్ట్రంలో కూడా తెలంగాణాలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చేవిధంగా ఏపథకాలు అమలు కావడం లేదని 9సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏమి ఇచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. కరోనా సమయంలో ఎంతో కష్టాలలో ఉన్న ప్రజలకు తాము అండగా నిలిచి ఆదుకున్నామని ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని అన్నారు. ఈప్రాంతంలో ఎమ్‌పి ఎవరో కూడా ప్రజలకు తెలియదని గుర్తులేదని ఎక్కడుంటాడో తెలియదని కనీసం ఒక్కసారైనా ఈ ప్రాంతంలో పర్యటించలేదని అన్నారు. ముఖ్యమంత్రి కేఈసార్ ఉన్నంతకాలం తెలంగాణలో హిందు, ముస్లిం, క్రైస్తవులు ఐకమత్యంతో ఉంటారన్నారు. కులమతాలను రెచ్చగొట్టే విధంగా కొందరు మతపిచ్చి పార్టీల వాళ్ళు రెచ్చగొట్టినప్పటికి ప్రజలు ఆలోచించుకోవాలని సూచించారు. ఈప్రాంత అభివృద్ధి కోసం ఈనెల 17నుంచి 22వతేది వరకు స్థానికంగా బస్తీల కాలనీలలో కార్పోరేటర్ సంబందిత అధికారులతో కలిసి పాదయాత్ర చేయనున్నారని ప్రజలకు ఎలాంటి కష్టాలు ఉన్న సమస్యలు ఉన్న వారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికోట్లయినా అభివృద్ధిచేసేందుకు మంత్రి కేటిఆర్ సహకారంతో నిధులు తీసుకుని పనులు పూర్తిచేస్తామన్నారు. ఈడివిజన్ పరిదిలో ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నామని మూడు ఎకరాల స్థలం ఉన్న సర్వే నెంబర్ 18లో ఉర్దూమీడియం, తెలుగుమీడియం రెసిడెన్షియల్ పాఠశాలలకు శంకుస్థాపనలు చేయనున్నామని జ్యోతినగర్ కాలనీకి కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం కూడా అందులో స్థలం కేటాయించనున్నామని తెలిపారు. జివో 58,59 ప్రకారం పేదలకు ఇళ్ళ రెగ్యులరైజేషన్ పనులు కూడా పూర్తి చేయిస్తామన్నారు. రామారావునగర్‌లో రూ.25కోట్లతో నాలా పనులను పూర్తిచేయనున్నామని పేర్కొన్నారు. ఈసందర్భంగా న్యూఅల్లాపూర్ నుంచి పెద్ద ఎత్తున యువత బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధానకార్యదర్శి పిల్లితిరుపతి మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, ప్రధాన కార్యదర్శి దుర్గ, వివిధ బూత్ కమిటిల సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట్‌లో అధునాత హంగులతో ఫంక్షన్ హాల్

**డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్**

**తార్నాక, మార్చి 5 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ నియోజక వర్గం పరిధిలోని లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో అధునాతన హంగులతో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ పనులను డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సంభందిత కాంట్రాక్టర్, జీహెచ్ఎంసీ సిబ్బందితో మాట్లాడి పనులను నాణ్యతప్రమాణాలతో త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని ఐదు డివిజన్లలో ఎక్కడ కూడా సమస్యలు లేకుండా అన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. రూ. 6.99 కోట్లతో ఈహాల్‌ను నిర్మిస్తున్నట్లు చెప్పారు. అదేవిదంగా మరో రూ. 6 కోట్లతో నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపుదిద్దుకుంటుందని పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్.సునిల్ ముదిరాజ్ తధితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో ఇంటింటికి తెలుగుదేశం

**నాచారం, మార్చి 5 ప్రభాతవార్త:** టీడీపీ అధిష్టానం పిలుపుమేరకు మల్లాపూర్‌లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు టీడీపీ చేపట్టిన అభివృద్ధిపై రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంచుతూ టీడీపీకీ మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం ఇంచార్జి కందికంటి అశోక్‌కుమార్ గౌడ్ పాల్గొని మల్లాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశంతో గడపగడపకు కలుస్తున్నామని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయారని తిరిగి టిడీపీవైపు చూస్తున్నారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం హాయాంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా ఎలాంటి అభివృద్ధి జరుగలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూర్ణం రాజేష్, టిపికే మూర్తి, కృష్ణ, మ్యాగటి సావిత్రి, సతీష్ బాబు, నాగరాజు, రాంబాబు, సత్యం యాదవ్, ఉమతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

**బండారి వెంకటేష్**

**మెహిదీపట్నం, మార్చి 05, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమవుతుందని, గతంలో తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆ పార్టీకే దక్కుతుందని టిడిపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి వెంకటేష్ అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కార్వాన్ నియోజకవర్గంలో టిడిపి నాయకులు భారీ బైక్‌ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిమల్కాపూర్‌లోని జ్యోతిరావుపూలే, లంగర్‌హౌస్ డివిజన్‌లోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారి వెంకటేష్ మాట్లాడుతూ...తెలంగాణలో టిడిపి బలంగా ఉందన్నారు. నాయకులు పార్టీని వీడినంత మాత్రాన కార్యకర్తలు మాత్రం పార్టీని వీడలేదన్నారు. కార్వాన్ నియోజకవర్గంలో టిడిపిని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్నారు. వారికి నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. మజ్లిస్ పార్టీ కార్వాన్‌ను గాలికి వదిలేసిందని, ఎక్కడి సమస్యలు అక్కడే దర్శనమిస్తున్నాయన్నారు. మజ్లిస్ పార్టీతో కార్వాన్ అభివృద్ధి సాధ్యం కాదన్నారు. బైర్ ర్యాలీలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి బుగిడి అనూప్ నాయకులు సురేందర్‌సింగ్, అన్వర్, దేవేందర్, శివరాజ్, ఖైరుద్దీన్, శ్రీను, బలేశ్వర్‌గుప్తా, రహీం కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజంలోని ప్రతీ వ్యక్తి చదువుకోవాలి

**కార్పొరేటర్ మహ్మద్ సలీం**

**చార్మినార్,మార్చి 5 ప్రభాతవార్త :** సమాజంలోని ప్రతీ వ్యక్తి తప్పకుండ చదువుకోవాలని దూద్‌బౌలి డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ సలీం కోరారు.దూద్‌బౌలిలోని అశ్రిత్ హోం రెయిన్‌బో ఆశ్రమంలో బాలికలు కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్,లైబ్రరీ,విశ్రాంతి గదిని కార్పొరేటర్ మహ్మద్ సలీం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్రిత్ హోం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్,లైబ్రరీ వల్ల బాలికలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు.సీనియర్ టిడిపి నాయకులు బి.శ్యాంసుందర్ మాట్లాడుతూ సమాజంలో విద్యతోనే మంచి గుర్తింపు లభిస్తుందని తెలియజేశారు.బాలికలు కష్టపడి చదవితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నేషనల్ రెయి న్‌బో ప్రొగ్రామ్ సీనియర్ మేనేజర్ శ్రీ లత,నేషనల్ కమ్యూనిటీ మేనేజర్ బనమాలి,అశ్రిత్ హోం ప్రతినిధులు నాగరాజు,పర్వతాలు,శేఖర్,ఆరోహణ,అనిత తదితరులు పాల్గొన్నారు.

## అభినందనల వెల్లువ



విరాట్ సేన విశ్వబ్రహ్మణ సేవ సంస్థ చౌటప్పల్ వారి ఆధ్వర్యంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ నిర్మాణ శిల్ప బ్రహ్మశ్రీ డా.వేలు ఆనందాచార్యులు గారికి శిల్పికళా సామ్రాట్ బిరుదుతో అభినందిన సభ నిర్వహించిన చిత్రం

## రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ కమిషన్‌ను వెంటనే నియమించాలి

**పోతరాజు లాలయ్య**

**చిక్కడపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పథకాల పేరుతో ప్రభుత్వం దళితలను మోసం చేయవద్దని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాలయ్య పేర్కొన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం గ్రేటర్ హైదరాబాద్ విస్తృతస్థాయి సమావేశం అధ్యక్షుడు ఘనపురం రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. అధ్యక్షుడిగా ఘనపురం రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఏదుల బస్వరాజ్, ఉపాధ్యక్షులుగా బేగరి రాజు, బూడిద రామ మూర్తి, సంయుక్త కార్యదర్శిగా ఉప్పరి సత్యం, ప్రచార కార్యదర్శిగా దశరథ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పోతరాజు లాలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంబంధించిన కమిషన్‌లను వేస్తోందని, కాని ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లను ఎందుకు వేయడం లేదని, వెంటనేవేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరంలోని 150 డివిజన్‌లలో సంఘాన్ని బలోపేతం చేయడానికి కమిటీలను నియమించబోతున్నామని, విస్తరణలో భాగంగా ముఖ్య లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. రాష్ట్రంలో దళితులను ఐక్యం చేయడంతో పాటు న్యాయమైన కోర్కెల సాధన కోసం పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘం వర్కింగ్‌ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, రాష్ట్ర నేతలు ప్రకాశ్, దయాకర్, మల్లెల జయ, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ఫ్లెక్సీలను చించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మెహిదీపట్నం, మార్చి 05, ప్రభాతవార్త :** కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గోల్కొండ కోటలో నిర్వహించనున్న జి20 సదస్సు సందర్భంగా ప్రధాన రహదారుల వెంట ఏర్పాటు చేసిన మోదీ ఫ్లెక్సీలను చించివేసిన గుర్తు తెలియని దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఆదివారం గోల్కొండ పోలీసులకు బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ..భారత కీర్తిని ప్రపంచానికి తెలియజేయడానికి వన్ ఎర్త్, వన్ నేషన్, వన్ ఫ్యూచర్ అనే విశాల దృక్పథంతో భారత ప్రభుత్వం జి20 సదస్సును గోల్కొండ కోటలో నిర్వహిస్తుందని తెలిపారు. సదస్సుకు సంబంధించిన ప్రతినిధుల బృధం ఆదివారం గోల్కొండ కోటకు వస్తుండడంతో ప్రధాన రహదారుల వెంట ప్రధాని నరేంద్రమోదీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని తెలిపారు. కొందరు గుర్తు తెలియని దుండగులు ఫ్లెక్సీలోని మోదీ ఫోటోను చించివేయడం దురదృష్టకరమన్నారు. ఉద్దేశపూర్వకంగానే ఈ ఫోటోను చించివేయడం జరిగిందని, వెంటనే దుండగులను గుర్తిచి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజా సంగ్రామయాత్రలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ చించిన వారిని ఇప్పటి వరకు పోలీసులు పట్టుకోలేదని, పోలీసులు ఉదాసీనంగా వ్యవహరంచడంతోనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. ఆయన వెంట నాయకులు ఆకుల గోవర్ధన్, మజ్జి పూర్ణచందర్‌రావు, ఆమంచి శ్రీకాంత్, శ్రీకాంత్, ప్రదీప్ కుమార్, సంతోష్, జోగేంద్రసింగ్, శ్రావన్, సిద్దార్థ, సాయి యాదవ్‌లు ఉన్నారు.

## కుడా స్టేడియంలో ముగిసిన కొత్వాల్ కేసరి కుస్తీ పోటీలు



కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్,దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య,పలువురు

**చార్మినార్,మార్చి 5 ప్రభాతవార్త :** హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పాతబస్తీ కుడా స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగిన కొత్వాల్ కేసరి కుస్తీ చాంఫియన్ షిఫ్ (2023) పోటీలు ఆదివారం రాత్రితో ముగిసాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయని,కుడా స్టేడియంలో జరిగిన కొత్వాల్ కేసరి కుస్తీ చాంఫియన్ షిప్ పోటీలకు అన్ని ఏర్పాట్లు చేసినందుకు అభినందిస్తున్నానని తెలిపారు.పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ కుస్తీ పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు,మెడల్స్‌తో పాటు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు.దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్యతో పాటు పలువురు పోలీస్ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల అకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి : మంత్రి సబితారెడ్డి



సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి సబితారెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 5 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లో కాలనీల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మౌళిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తామని రాష్ట్ర విద్యాశాఖమంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. కర్మన్‌ఘాట్ వంగ శంకరమ్మగార్డెన్స్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీర్‌పేట్ కార్పొరేషన్ కాలనీ సంక్షేమ సం ఘాల సమాఖ్య ప్రథమ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, సమాఖ్య నాయకులు వంటేరు నర్సింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సమావేశం సందర్భంగా సుమారు 40 కాలనీల ప్రజలు సంక్షేమ సంఘాల తరఫున సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కొన్ని కాలనీల్లో దీర్ఘకాలంగా ఉన్న యుఎల్‌సి సమస్యను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కాలనీల్లో ప్రజలకు కనీస సదుపాయాలను కల్పిస్తామని వివరించారు.

**సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక...** ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మీర్‌పేట్ కార్పొరేషన్ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య నూతన అధ్యక్షునిగా ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వంటేరు నర్సింహారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఆంజనేయులును సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫెడరేషన్ ప్రతినిధులు ప్రేమ్‌చందర్‌రెడ్డి, వెంకటయ్య, మల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, శివానందం, పద్మాచారి, కాలనీలవాసులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో కుంటుపడిన అభివృద్ధి : హనుమంతరావు



వృద్ధురాలితో మాట్లాడుతున్న మాజీ ఎంపీ హనుమంతరావు, చల్లా నర్సింహారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి

**ఎల్.బి.నగర్, మార్చి 5 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జోడో పాదయాత్ర ఆదివారం సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 5 నుండి ప్రారంభంకాగా ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావుతోపాటు డీసీసీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డితో కలిసి గడప గడపకు తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ హనుమంతరావు బస్తీలోని పేదలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గరీబీ హటావో నినాదంతో నిరుపేదలందరికీ ఇండ్లిచ్చిన ఘనత కాంగ్రెస్‌పార్టీదేనని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగాకుంటుపడిందని ఆరోపించారు. ఎమ్మెల్యే,కార్పొరేటర్ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచి అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, సావిడి గోపాల్ రెడ్డి, బండి మధు, పున్న గణేష్ నేత, చిలుక ఉపేందర్ రెడ్డి, గట్ల రవీంద్ర, తలాటి రమేష్ నేత, యాదగిరి పులి గౌడ్, సుధాకర్ గుప్తా, ఇమ్రాన్, సూర్య పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మంచిరెడ్డిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు: కళ్యాణ్‌నాయక్



సమావేశంలో పాల్గొన్న కళ్యాణ్‌నాయక్, కౌన్సిలర్లు

**తుర్కయంజాల్, మార్చి 5 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూరు పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ రామావత్ కళ్యాణ్‌నాయక్ కౌన్సిలర్లతో కలిసి సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై చేసిన ఆరోపణలకు సమాధానంగా 2020 నూతన మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటైనతర్వాత అభివృద్ధికి పూర్తిస్థాయిలో ప్రతిపక్షం పాలకపక్షంగా ఉన్న తుర్కయంజాల్ మున్సిపాలిటీకి కూడా పూర్తి సహాయ సహకారమందిస్తూ అభివృద్ధికి తోడ్పాటు చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఏం చేయలేదనడం వాళ్ళ అసమర్ధతకు నిదర్శనమన్నారు. కోట్ల రూపాయలతో మున్సిపాలిటీలో అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేయించారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు అందరూ ఎమ్మెల్యేపైన వేసిన ఆరోపణలను ముక్తకంఠంతో ఖండించారు. అభివృద్ధి పనుల కేటాయింపులో సొంత పార్టీ కౌన్సిల్లర్లకే ప్రాధాన్యమిస్తున్నారని, అంతర్గత కుమ్ములాటలలతో పాలన పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఎమ్మెల్యేపై అనవసరమైన ఆరోపణలను చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్లపల్లి సంగీత మోహన్‌గుప్తా, భాగ్యమ్మ ధనరాజ్, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, పుల్లగుర్రం కీర్తన విజయానంద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు నడకతో ఆరోగ్యం పదిలం



5కె రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**సైదాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** ప్రతి రోజు నడక ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎల్‌బినగర్ ట్రాఫిక్‌డిసిపి శ్రీనివాస్‌గుప్తా అన్నారు. చంపాపేటలోని ఓనస్ ఆసుపత్రి ఎండి డాక్టర్ బాలరాజు నాయుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ స్వరూప్‌స్వామిల ఆధ్వర్యంలో నిర్వహించిన 5కె రన్‌కు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ చిన్ననాటినుంచే నడక అలవాటు చేసుకోవాలన్నారు. ఫాస్ట్‌ఫుడ్, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని, ఆహార నియమాలు పాటించాలన్నారు. ఆర్థోపెడిక్ సర్జన్, ఆసుపత్రి ఎండి డాక్టర్ బాలరాజు నాయుడు మాట్లాడుతూ మోకాళ్ల అరుగుదలను నివారించడానికి వాకింగ్, రన్నింగ్ దోహపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, డాక్టర్లు. సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : డిసిపి శ్రీనివాసరావు



డిసిపి శ్రీనివాసరావును సన్మానిస్తున్న రమేష్ తదితరులు

**మలక్‌పేట, మార్చి 5 ప్రభాతవార్త:** ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మలక్‌పేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ ఆరోగ్యసంరక్షణకోసం ఇటువంటి వైద్య శిబిరాలు దోహదపడతాయన్నారు. అనంతరం అర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనపర్తి రమేష్ మాట్లాడుతూ ఈ శిబిరంలో సుమారు 300ల మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందించారు. ప్రతిమ ఆసుపత్రి సహకారంతో జరిగిన శిబిరంలో బాసెట్టి హరినాథ్‌గుప్త, జగన్, అశోక్ కుమార్, సురేష్, జగన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యదేవుని అర్థ శతాబ్ది వార్షిక బ్రహ్మోత్సవాలు



ధ్వజారోహణ నిర్వహిస్తున్న ఆలయ పండితులు

**రామంతాపూర్, మార్చి 5 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి దేవాలయంలో అర్థ శతాబ్ది వార్షిక బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి.ఉత్సవాల్లో భాగంగా ఈనెల 2వ తేది నుంచి 10వ తేది వరకు వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆలయకమిటిఫౌండర్ ఛైర్మన్ కోట్ల నరసింహారెడ్డి, కార్య నిర్వహణ అధికారి ఎం.సత్యచంద్రారెడ్డి, కార్యకర్తలు జగదీష్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, జి.విజయభాస్కర్, ఆలయ సిబ్బంది ఆర్.మురళీదర్‌రావు, శంకర్ తదితరుల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలు బీట్యూరి విజయ్‌సారధి యాజ్ఞికుల శ్రీ మంగళగిరి తిరుపతాచార్యులు, వాహన సేవలు, రథోత్సవములు దీవీ శేషచార్యులు అర్చకుల ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు.

## జిల్లెలగూడ రెడ్డి సంఘం భవనానికి స్థలాన్ని కేటాయించాలని వినతి

**సరూర్‌నగర్, మార్చి 5 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలం జిల్లెలగూడ రెడ్డి సంఘానికి భవన నిర్మాణం కోసం 2500 గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని రెడ్డి సంఘం నాయకులు మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని కోరారు. ఈ మేరకు ఆదివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మంత్రిని కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5సంవత్సరాలక్రితం ఏర్పాటైన సంఘం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసిందని వివరించారు. అయితే సంఘ సమావేశాలు, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం సంఘానికి జిల్లెలగూడ పరిధిలో స్థలాన్ని కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జిల్లెల కృష్ణారెడ్డి, అర్కల భూపాల్‌రెడ్డి, సప్పిడి యాదిరెడ్డి, కొత్త జనార్ధన్‌రెడ్డి, సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సప్పిడి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : బన్నాల గీత

**ఉప్పల్, మార్చి 5 ప్రభాతవార్త :** ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం తమ వంతు కృషి చేస్తుందని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మైనార్టీ కార్పొరేషన్ అందజేస్తున్న సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసిన మైనార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ గీతతోపాటు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బద్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ మైనార్టీ ల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, మహిళలకు కుట్టు మిషన్లు, ఎంబ్రాయిడరీ వర్క్ తదితర వాటిపై శిక్షణ ఇస్తున్నామన్నారు. మైనార్టీ నేత బద్రుద్దీన్ మాట్లాడుతూ డివిజన్‌లో మైనార్టీల సంక్షేమానికి రూ.39లక్షలతో ఈద్గా షెడ్డు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కె.జగన్, అబ్బుబాయ్, మహుమూద్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ, కెసిఆర్‌ల పాలనలో నిరాశా నిస్పృహల్లో యువత: సిపిఐ

**సరూర్‌నగర్, మార్చి 5 ప్రభాతవార్త:** మోడీ, కెసిఆర్‌ల పాలనలో ఉద్యోగావకాశాలులేక యువత నిరాశా నిస్పృహల్లో ఉన్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి అన్నారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ మండల సిపిఐ కార్యాలయంలో జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య మండలస్థాయి సమావేశానికి రవీంద్రచారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేటి పాలకుల విధానాల వల్ల నిరుద్యోగంపెరిగి యువత ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయక, కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వక ప్రభుత్వాలు నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. యువత సమస్యలపై సిపిఐ పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలోజు లక్ష్మణాచారి, వెంకటరమణారెడ్డి, శేఖర్, నరేందర్, రాజు, రాజేష్, రాజశేఖర్, అఖిల్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయం: ఎమ్మెల్యే



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్.బి.నగర్, మార్చి 5 ప్రభాతవార్త :** వ్యాపారస్తులు సేవా దక్పథంతో కార్యక్రమాలు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవడం అభినందనీయమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఎన్ఆర్ ఆగ్రో ఫుడ్స్ చిత్రాలేఅవుట్‌లోనే అనాధ విద్యార్థి గృహానికి పంపిణీ చేస్తున్న బియ్యం సంచులను ఎమ్మెల్యే వారికి అందజేశారు. ఏఎన్ఆర్ ఆగ్రో ఫుడ్స్ వారి మూడు రకాల హెచ్ఎంటి, సోనామసూరి, స్టీమ్ సోనా మసూరి ఆశ్రమానికి ఐదు క్వింటాల బియ్యం దాదాపు వితరణ చేశారని ఎమ్మెల్యే తెలిపారు. వ్యాపారం చేస్తూ అందులో కొన్ని లాభాలను మనవతదృక్పదంతో ఇతరులకు సాయం చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్కరూ తమ వంతు సాయంగా నిరుపేదలను, అనాధఆశ్రమం, వికలాంగులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.నాగేశ్వరరావు, అనాధ ఆశ్రమం అధ్యక్షుడు మార్గం రాజేష్, జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, భాస్కర్ పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి: అందెల



ఆయుష్మాన్ భారత్ బీమాను నమోదు చేయిస్తున్న అందెల

**సరూర్‌నగర్, మార్చి 5 ప్రభాతవార్త:** ప్రధాని మోడి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములుయాదవ్ కోరారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ 5వ డివిజన్ వినాయక హిల్స్ కాలనీలో పార్టీ ఉపాధ్యక్షుడు శివారెడ్డి ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ బీమా నమోదు శిబిరానికి అందెల హాజరై మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ బీమా పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో శేఖర్‌గౌడ్, మల్లేష్, వెంకటేశ్, పుల్లారెడ్డి, యాదగిరిరెడ్డి, వెంకటేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా కాలనీల సమస్యల పరిష్కారం : మంత్రి సబితారెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సబిత ఇంద్రారెడ్డి

**ఎల్బీనగర్, మార్చి 5 ప్రభాతవార్త :** కాలనీలలో నెలకొన్న సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలో ఆదివారం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలు తెలుసుకుందామని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కాలనీ ప్రధాన కార్యదర్శి వకలంక శ్రీనివాస్ మాట్లాడుతూ కాలనీలో పార్కు సమస్య త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అనిత దయాకర్ రెడ్డి, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిశేఖర్

**నాచారం, మార్చి 5 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలో రూ. 9 లక్షల వ్యయంతో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఆదివారం స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు శాంతి సాయిజన్ శేఖర్ పర్యవేక్షించారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో ఎక్కడ కూడా సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, సుగుణాకర్‌రావు, కట్టబుచ్చన్న గౌడ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటర్ ఐడి కార్డులు తీసుకోవాలి: అమరేందర్‌రెడ్డి



ఓటర్ ఐడి కార్డులను అందజేస్తున్న యెల్మేటి అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 5 ప్రభాతవార్త:** జల్‌పల్లి మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ ఓటర్ ఐడెంటిటీ కార్డులను తీసుకోవాలని టిపిసిసికార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి కోరారు. మున్సిపాలిటీలోని 3వ వార్డు రాయల్ కాలనీలో ఏర్పాటు చేసిన ఫ్రీ ఓటర్ ఐడికార్డు క్యాంపును ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఫ్రీ ఓటర్ ఐడి కార్డుల శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ బామ్, వంగేటి మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు, అబూబిన్ అలీ, సోఫియా బేగం, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## యాప్రాల్‌లో జోడో అభియాన్ యాత్ర



జోడో అభియాన్ యాత్రలో పాల్గొన్న నందికంటి శ్రీధర్

**నేరేడ్‌మెట్, మార్చి 5 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిరుపేద, మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందారని మల్కాజిగిరి, మేడ్చెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ పేర్కొన్నారు. ఆదివారం నేరేడ్‌మెట్ డివిజన్‌పరిధిలోని యాప్రాల్, ఎరుకల బస్తి, కిందిబస్తి, యాదవ్ నగర్ తదతర ప్రాంతాల్లో హాత్ సే జోడో అభియాన్ యాత్రలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని అప్పులో ఊబిలో ముంచుతుందని తెలిపారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత పూర్తి చేయడంలో విఫలమయ్యారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకం పోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, నర్సింహ్మా, రాజలింగం, అశోక్‌రెడ్డి, రమేష్, పాండు, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, చాకో, శ్రీనివాసులు, పవన్‌కుమార్, సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్డినల్ గ్రేసియల్ స్కూల్ వార్షికోత్సవం



వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి, చైర్మన్ సాదుల

**రామంతాపూర్, మార్చి 5 ప్రభాతవార్త :** రామంతాపూర్ రాంశంకర్‌నగర్‌లోని కార్డినల్ గ్రేసియల్ స్కూల్ 39వ వార్షికోత్సవ వేడుకలు తరంగ్ పేరుతో ఘనంగా నిర్వహించారు. రామంతాపూర్ లింగారెడ్డిగార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పిల్లలకు క్రమశిక్షణతోపాటు చదువులో రాణించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు, అన్ని రంగాల్లో రాణించేందుకు ఉపాధ్యాయులు చేయూత అందించాలని సూచించారు. స్కూల్ అడ్మిన్ డైరెక్టర్ ధనలక్ష్మి, అకాడమిక్ డైరెక్టర్ సువిత సాయి స్కూల్ వార్షిక నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్కార్ స్కూళ్ళ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాలి: ఇబ్రాం శేఖర్

**సరూర్‌నగర్, మార్చి 5 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల విద్యాప్రమాణాలు పెంచే ప్రయత్నాలు చేయాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం బాలాపూర్ చౌరస్తా సమీపంలోని లెనిన్‌నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో బడంగ్‌పేట్ జడ్పీహెచ్ఎస్‌లో చదువుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులతో డిప్యూటీ మేయర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారితో విద్యా ప్రమాణాల విషయమై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంటి వద్ద కూడా చదవాలనీ, తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు తాము బోధించిన తర్వాత ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి ప్రగతిని సమీక్షించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉంటుందనేది గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు.

## గ్లోబల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**వనస్థలిపురం, మార్చి 5 ప్రభాతవార్త:** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వనస్థలిపురం జనప్రియ హోమ్స్ కాలనీలో శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో ఆదివారం గ్లోబల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, ఇసీజీ, కార్డియాక్, పెడియాట్రిషియన్, గైనిక్, దంత సమస్యలపై శిబిరంకు హాజరైన వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు పిజ్యోతిసాయి, సభ్యురాళ్ల కే.రమ. పి.రాజేశ్వరి. డి.పద్మావతి, ఎం.మమత, కె.భాగ్యలక్ష్మి, వి,శశికళ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సి అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం : రామకృష్ణానంద్

**మలక్‌పేట, మార్చి 5 ప్రభాతవార్త:** విద్యుత్ ఉద్యోగులు పిఆర్‌సి అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని తెలంగాణ ఎలక్ట్రిసిటీఎంప్లాయీస్ యూనియన్ సౌత్ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణానంద్ పేర్కొన్నారు. పిఆర్‌సిని అమలుచేయాలని హైదరాబాద్ సౌత్ సర్కిల్, సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు, సిబ్బంది ప్లకార్డులు ఆందోళన నిర్వహించారు. ఈ నెల6వ తేదీన చర్చలు సఫలం కావాలని లేని యెడల ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. సిఎం కెసిఆర్ పిఆర్‌సి ససేమిరా అంటే రాష్ట్రం అంధకారమయ్యే పరిస్థితిలో ఉందన్నారు. ఈ కార్యక్రమానికి యూనియాన్ నాయకులు సాయి బాబా, జనార్ధన్‌రెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు.

## విజయ డయాగ్నిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తుర్కయంజాల్, మార్చి 5 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో విజయ డయాగ్నిక్ సెంటర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మశివకుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, వైద్య బృందంతో కలిసి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, ఇసీజీ, కార్డియాక్, పెడియాట్రిషియన్, గైనిక్, దంత సమస్యలపై శిబిరంకు హాజరైన వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తూళ్ళ దాస్‌గౌడ్, భాస్కర్‌రావు, శేఖర్‌రెడ్డి, నాగభూషణం, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్, బిజెపి : మల్‌రెడ్డి రాంరెడ్డి



చంపాపేటలో కరపత్రాన్ని అందజేస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి

**సైదాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** బిఆర్ఎస్, బిజెపిలు రెండు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నాయని ఎల్‌బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మల్‌రెడ్డి రామ్‌రెడ్డి అన్నారు.చంపాపేటడివిజన్ కాంగ్రెస్‌అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డిఆధ్వర్యంలో చంపాపేటలో నిర్వహించిన జోడో యాత్రలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలసంక్షేమం, అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేస్తామని, వృద్ధులకు రూ.5వేల పెన్షన్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీపై రూ.5లక్షలవరకు ఉచిత వైద్యం, అర్హులైనవారికి జాగా ఉంటే ఇండ్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రెడ్డి స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కోసం వినతి



కార్పొరేటర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న కాలనీవాసులు

**నాచారం, మార్చి 5 ప్రభాతవార్త:** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మర్రిగూడెం సంక్షేమ సంఘం ప్రతినిధులు రెడ్డి స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. స్మశాన వాటికిలో దింపుడు కెళ్లెం, గార్డెనింగ్, నీటివసతి తదితర సమస్యల పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు. అందుకు కార్పొరేటర్ పన్నాల సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు అల్లూరి రాజి రెడ్డి, బాల్ రెడ్డి, సంపత్, వెంకట్‌రెడ్డి, హరికాంత్‌రెడ్డి, నర్సింహ్మా పాల్గొన్నారు.

## బిఎల్ఆర్ ట్రస్ట్ సేవలు అనిర్వచనీయం



ఫ్రిడ్జ్‌తో కూడిన చలివేంద్రం ప్రారంభిస్తున్న బండారి లక్ష్మారెడ్డి

**కుషాయిగూడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు విస్తృత పరుస్తున్నామని బిఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బిఎల్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో చర్లపల్లి డివిజన్ చక్రిపురం చౌరస్తాలో ఫ్రిడ్జ్‌తో కూడిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడానికి తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన కూడళ్ళలోపాటు అవసరమైన చోట చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఆర్ ట్రస్ట్ సభ్యులు నేమూరి మహేష్‌గౌడ్, హనుమంతునాయక్, రాఘవరెడ్డి, మారుతి కాలనీ అధ్యక్షులు పలుగుల మహేందర్ , శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్, శ్రీశైలం, వెంకటేష్‌గౌడ్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



ఊరేగింపులో మధుసూదన్‌రెడ్డి, హరిగోవింద్ ప్రసాద్, తదితరులు

**మలక్‌పేట, మార్చి 5 ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక భావనలతో మనస్సుకు మానసికప్రశాంతత చేకూరుతుందని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్కా భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మూసారాంబాగ్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంనుండి శాలివాహనగర్‌వరకు నిర్వహించిన శ్రీ కృష్ణ అవతార్ శ్రీ కట్టు శ్యాంబాబా ఊరేగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ రాజేష్‌గోయల్, ట్రస్టీ హరిగోవిందలు మాట్లాడుతూ యేటా ఊరేగింపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బొక్కా మధుసూదన్‌రెడ్డి, శంబుసింగ్, గజేందర్ సంఘి తదితరులు పాల్గొన్నారు.

## టి టిడిపికి పూర్వ వైభవం ఖాయం



ఇంటింటికి బొట్టు కార్యక్రమం నిర్వహిస్తున్న దూడల నిర్మల

**కుషాయిగూడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** ఇంటింటికి బొట్టు కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ మరో మెట్టు ఎక్కి పూర్వవైభవం తీసుకురావడం ఖాయమని టిడిపి సీనియర్ నాయకులు దూడల నిర్మల సాంబమూర్తి గౌడ్ పేర్కొన్నారు. టిడిపి అధిష్టానం పిలుపుమేరకు ఇంటింటికి బొట్టుకార్యక్రమంలో భాగంగా ఏఎస్‌రావు నగర్ డివిజన్ ప్రాంతంలో నిర్మల ఆధ్వర్యంలో అశోక్ కుమార్ గౌడ్ దూడల సాంబమూర్తి గౌడ్ టీజీకె.మూర్తితో కలిసి ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టడంతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో శివానంద్, భైరవ సాంబశివరావు, దేవినేని శ్రీనివాసరావు, పద్మా గౌడ్, బొప్పన రామ్మోహన్‌రావు, నారాయణస్వామి, వైఎస్ఆర్ ప్రసాద్, యానాల అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.